కనిగిరి
• కనిగిరి • గిద్దలూరు

సామాజిక తనిఖీతో జవాబుదారీతనం: పీడీ

వెలిగండ్ల, న్యూస్‌టుడే: సామాజిక తనిఖీతో జవాబుదారీతనం పెరుగుతుందని డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్ చెప్పారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 2024-25 సంవత్సరంలో మండలంలో జరిగిన ఉపాధిహామీ పనులకు సంబంధించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక శుక్రవారం నిర్వహించారు. కొన్ని చోట్ల కొలతల్లో తేడాలు, మస్టర్ నిర్వహణ సరిగా లేకపోవడం, నాణెం మొక్కలు సరిగా లేకపోవడం, డిమాండ్ లేకుండా పనులు చేపట్టడం వంటి వాటిని ఇందులో గుర్తించారు. పీడీ మాట్లాడుతూ.. వలసలు నివారించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని చేపడుతోందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, ఏపీవో వి. శ్రీనివాస్‌నాయక్, మండల తెదేపా అధ్యక్షుడు కె.ఇంద్రభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావేదికలో జోసెఫ్ కుమార్, ఇతర అధికారులు

టెట్ మినహాయింపుపై 10న ఢిల్లీలో ధర్నా: ఏపీటీఎఫ్

సీ.ఎస్.పురం, న్యూస్‌టుడే: టెట్ విధానం రాకముందు ఎంపికైన ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని కోరుతూ ఈ నెల 10న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించే ధర్నాలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.శ్రీనివాసులు, జె.ఎస్.ఆనందబాబు కోరారు. విద్యా హక్కు చట్టం ఆధారంగా సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు కూడా టెట్ ఉత్తీర్ణులు కావాలని, లేదంటే ఉద్యోగాల నుంచి తొలగించాలని కోర్టు తీర్పు ఉందని, ఈ నేపథ్యంలో విద్యా హక్కు చట్టాన్ని సవరించాలని, టెట్ విధానం రాకముందు ఎంపికైన ఉపాధ్యాయులను ప్రస్తుతం టెట్ నుంచి మినహాయించాలని డిమాండ్ చేశారు.

డీఎస్సీలో ఖాళీలన్నీ భర్తీ చేయాలి

కనిగిరి, న్యూస్‌టుడే: త్వరలో ప్రకటించే డీఎస్సీలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఉపాధ్యాయ ఖాళీలన్నీ భర్తీ చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కేపీ పిచ్చయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఖాళీల భర్తీలో జిల్లా విద్యాశాఖ ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. ఉమ్మడి జిల్లాలో నిరుద్యోగులు ఎక్కువగా ఉన్నారని, జాబ్ నోటిఫికేషన్‌లో ఎస్సై పోస్టులు సహా అన్ని ఖాళీలు భర్తీ చేయాలన్నారు.

మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పిచ్చయ్య

కొమరోలులో తూనికలు, కొలతల అధికారుల దాడులు

కొమరోలు (గ్రామీణం), న్యూస్‌టుడే: కొమరోలులోని దుకాణాల్లో మార్కాపురం తూనికలు, కొలతల అధికారులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. వాణిజ్య కూడలిలో ఉన్న బేకరీలో అధిక ధరలకు శీతల పానీయాలు అమ్ముతున్నట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీలు చేయగా, నిజమేనని తేలడంతో కేసు నమోదు చేశారు. మరో వస్త్రదుకాణంలోని రెడిమేడ్ దుస్తుల బాక్స్‌పై ధర, కంపెనీ పేరు లేక పోవడంతో ఆ దుకాణంపై కేసు నమోదు చేసి జరిమానా విధించినట్లు తూనికలు, కొలతల అధికారి షేక్ మోహసిన్ తెలిపారు.

ఆహార ఉత్పత్తుల తయారీతో ఆదాయం

సీ.ఎస్.పురం, న్యూస్‌టుడే: స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని సభ్యులు ఆహార ఉత్పత్తులు తయారుచేసి వాటిని విక్రయించి మంచి ఆదాయం పొందుతున్నారని వెలుగు జిల్లా రిసోర్స్ పర్సన్ పి. ఆదిలక్ష్మి అన్నారు. వెలుగు కార్యాలయంలో శుక్రవారం ఆమె సీడ్ క్యాపిటల్ ఆహార ఉత్పత్తుల తయారీకి రుణాలు పొందే అంశంపై గ్రామైక్య సంఘాల ప్రతినిధులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆహార ఉత్పత్తుల తయారీకి రూ. 40,000 రుణం పొందేందుకు ఉద్యమ సర్టిఫికేట్ అవసరమని చెప్పారు. కార్యక్రమంలో వెలుగు సీసీలు మస్తాన్‌రెడ్డి, టి.రాకయ్య, ఎంపీ నారాయణమ్మ, గ్రామైక్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో మంచినీరు కలేనా?

☛ అపరిశుభ్రంగా ట్యాంకులు.. కుళాయిలు ☛ అటకెక్కిన పరీక్షలు

కంభం, న్యూస్‌టుడే:

గ్రామీణ ప్రాంతాల్లో శుద్ధమైన తాగునీరు ఇవ్వాలన్న లక్ష్యం నీరుగారుతోంది. ఓ వైపు ట్యాంకుల్లో అపరిశుభ్రత నెలకొనగా, మరో వైపు నీటి పరీక్షలూ జరగడం లేదు. ఇవేమీ పట్టించుకోకుండానే సంబంధిత అధికారులు మంచినీరు సరఫరా చేసేస్తున్నారు. ఈ క్రమంలో నీటిలో ఏ మాత్రం కలుషితం జరిగినా ప్రజల ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుంది. వేసవి వచ్చిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తమై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

రూ. లక్షలు వెచ్చించి కిట్లు కొనుగోలు

గిద్దలూరు నియోజకవర్గంలో 95 పంచాయతీలు ఉన్నాయి. జనాభా సుమారు 2.50 లక్షలకు పైగానే ఉంటుంది. ప్రతి పంచాయతీలోనూ రక్షిత నీటి పథకాల కింద బోర్లు ఉన్నాయి. వాటి నుంచి నేరుగా మంచినీటి పథకాలకు నీటిని సరఫరా చేసి, ప్రజలకు కుళాయిల ద్వారా పంపిణీ చేస్తారు. ఆ జలంలో లవణాలు, క్లోరిన్, ఫ్లోరైడ్ వంటి వాటి శాతం పరీక్షించేందుకు సచివాలయాలకు నీటి పరీక్ష కిట్లు అందజేశారు. ప్రతి గ్రామంలోని నీటిని పరిశీలించే ఉద్దేశంతో వాటిని సరఫరా చేశారు. దాని కోసం ప్రభుత్వం లక్షల రూపాయల నిధులు వెచ్చించింది. అయితే నీటిలో ఉన్న లవణాలు, ఫ్లోరైడ్ తదితర వాటిని తెలుసుకునేందుకు కొన్ని రకాల రసాయనాలు ఉపయోగిస్తారు. ప్రస్తుతం సచివాలయాల్లో ఉన్న వాటి గడువు తీరిపోవడంతో నీటి పరీక్షలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

తక్షణ చర్యలు అవసరం..

వాస్తవానికి ప్రతి సచివాలయం పరిధిలో రోజూ ఏదో ఒక ప్రాంతంలో నీటి పరీక్ష చేయాల్సి ఉంటుంది. కిట్లలో వాడే రసాయనాల గడువు ముగిసినా.. కొత్త వాటిని ఇవ్వలేదు. మరోవైపు కిట్లలోని రసాయనాల గడువు ఉన్నప్పుడు సైతం క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బంది నీటి పరీక్షలు సక్రమంగా చేయలేదనే విమర్శలూ ఉన్నాయి. ప్రస్తుతం ఎండలు పెరిగి, నీటి వినియోగం ఎక్కువవుతున్న నేపథ్యంలో మంచినీటి ట్యాంకులను, బోర్లను, కుళాయిలను శుభ్రపరిచి నీరు ఇచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి. పైపులైన్ లీకేజీలు, ట్యాంకుల్లో క్లోరినేషన్‌కు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ రమీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. మంచినీటి ట్యాంకులను శుభ్రపరచడానికి, క్లోరినేషన్ చేయించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. నీటి పరీక్ష కిట్లలోని రసాయనాల విషయం ఉన్నతాధికారులకు తెలియజేస్తామని పేర్కొన్నారు.

రాచర్ల మండలం ఆకవీడులో పాచిపట్టి ఉన్న మంచినీటి ట్యాంకు

సత్యసాయి సేవాసంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్పాహారం

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని మహమ్మదాపురం పీఎంజీ జడ్పీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సత్యసాయి సేవాసంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం అల్పాహారం అందజేశారు. సంస్థ ప్రతినిధి తళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాధాకృష్ణ, సంస్థ ప్రతినిధులు వెంకటరెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

కనిగిరి, న్యూస్‌టుడే: రెవెన్యూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఇన్‌చార్జ్ ఆర్డీవో ఎం.వెంకటశివరామిరెడ్డి సూచించారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. దీర్ఘకాలిక భూసమస్యలు, పట్టాదారు పాస్ పుస్తకాలు, ఇతర రెవెన్యూ సమస్యలు వెంటనే పరిష్కరించేలా దూడాలన్నారు. ప్రతి సోమవారం వచ్చే అర్జీలను తహసీల్దార్లు, ఆర్ఐలు, వీఆర్వోలు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలన్నారు. విదుల్లో అలసత్వం వహిస్తే చర్యలు ఉంటాయన్నారు.

ఇంటి పన్నుల వసూళ్లకు సహకరించాలి

సీ.ఎస్.పురం, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామాల్లో ఇంటి పన్నుల వసూళ్లకు గ్రామైక్య సంఘాల ప్రతినిధులు, డ్వాక్రా సభ్యులు సహకరించాలని ఎంపీడీవో ఎల్. బ్రహ్మయ్య అన్నారు. ఇంటి పన్నుల వసూళ్లకు సంబంధించి స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. మండలంలో పన్నుల వసూళ్ల ఇప్పటికే 50 శాతం లోపే ఉన్నాయని గుర్తుచేశారు. ఇంటి పన్నులు చెల్లించే లా యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో సి.ఎస్.పురం పంచాయతీ కార్యదర్శి శ్రీహరి, వెలుగు సీసీలు, గ్రామైక్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

బండలగుడు పాటేల్లో సత్తాచాటిన కర్నూలు జిల్లా ఎద్దులు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు మండలం నరవ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి తిరునాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన నన్నూ కేటగిరీ ఎద్ద బండలాగుడు పోటీల్లో కర్నూలు జిల్లకు చెందిన అక్షరరెడ్డి కోడెలు 4242 అడుగుల బండలాగి సత్తాచాటి మొదటి స్థానంలో నిలిచాయి. మొత్తం 7 ఎద్ద జతలు పోటీల్లో తలపడ్డాయి. గెలుపొందిన ఎద్ద జతల యజమానులకు నిర్వాహకులు నగదు బహుమతులు అందజేశారు.


బండలాగుతున్న ఎద్ద జత

70 శాతానికి చేరువలో స్త్రీనిధి రుణాలు

● ఇప్పటి వరకు రూ.78 కోట్ల అందజేత

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి మార్కాపురం జిల్లా పరిధిలో ఈ నెల 5 నాటికి స్త్రీనిధి ద్వారా 9,639 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.78.65 కోట్ల రుణం అందింది. ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం 11,238 మంది సభ్యులకు రూ.112.29 కోట్ల రుణాలు అందజేయాల్సి ఉండగా, మొత్తం లక్ష్యంలో 70 శాతాన్ని అధికారులు పూర్తి చేశారు. జిల్లాలోని త్రిపురాంతకం మండలంలో 1,032 మంది సభ్యులు రూ.9.35 కోట్లు తీసుకుని ముందంజలో ఉన్నారు. హనుమంతునిపాడు, పామూరు, పుల్లలచెరువు మండలాలు వెనుకబడ్డాయి. దోర్నాల, గిద్దలూరు, పొదిలి మండలాలు ఈ ఏడాది లక్ష్యాన్ని అధిగమించేశాయి.

గర్భిణులకు వైద్య పరీక్షలు తప్పనిసరి

కనిగిరి, న్యూస్‌టుడే: గర్భిణులు క్రమం తప్పకుండా సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సీడీపీవో సరోజిని తెలిపారు. మాచవరం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఆమె మాట్లాడారు. గర్భం దాల్చిన మహిళలు తప్పని సరిగా పోషకాహారం తీసుకోవాలని, వరస్, కాల్షియం మాత్రలు వినియోగం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం ద్వారా గర్భిణులకు ఆర్థిక సాయం అందుతుందని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పార్వతి, మల్లీశ్వరి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

పట్టణంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు పట్టణంలో వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పురపాలక చైర్మన్ పామూల వెంకటసుబ్బయ్య తెలిపారు. శుక్రవారం ఆయన గిద్దలూరు-ముండ్లపాడు రహదారిలో 2 నూతన డీప్‌బోర్లు తవ్వకాల భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. బీపీఎస్, ఎల్‌ఆర్‌ఎస్ నిధులతో 2 డీప్‌బోర్లను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు ముత్తముల కృష్ణ కిషోర్ రెడ్డి, పట్టణ తెదేపా అధ్యక్షుడు షానేపాకలి, పురపాలక ఏఈ పార్థియా, తెదేపా కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

పాదల తొలగింపు

స్పందనకు స్పందనం

పామూరు, న్యూస్‌టుడే: పామూరులో విద్యుత్ పరివర్తకం చుట్టూ ఉన్న పొదలను విద్యుత్ శాఖ అధికారులు తొలగించారు. వినాయకనగర్‌లోని బలరామ వనక్షేత్రగృహం సమీపంలో పరివర్తకం వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ పంపిణీ, నియంత్రణ బాక్సుల ఏర్పాటులో నిర్లక్ష్యం, బాక్సుల చుట్టూ పొదలు పెరిగి ఉండటంపై ఈ నెల 5న ఈనాడులో 'విద్యుత్ బాక్సుల సంరక్షణ ముఖ్యం' అనే కథనం ప్రచురితమైంది. దీనికి విద్యుత్ శాఖ స్పందించి ఏఈ జిలాని భాష పర్యవేక్షణలో పొదలను తొలగించారు.

బండలగుడు పాటేల్లో సత్తాచాటిన కర్నూలు జిల్లా ఎద్దులు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు మండలం నరవ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి తిరునాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన నన్నూ కేటగిరీ ఎద్ద బండలాగుడు పోటీల్లో కర్నూలు జిల్లకు చెందిన అక్షరరెడ్డి కోడెలు 4242 అడుగుల బండలాగి సత్తాచాటి మొదటి స్థానంలో నిలిచాయి. మొత్తం 7 ఎద్ద జతలు పోటీల్లో తలపడ్డాయి. గెలుపొందిన ఎద్ద జతల యజమానులకు నిర్వాహకులు నగదు బహుమతులు అందజేశారు.

బండలాగుతున్న ఎద్ద జత

అవగాహన కల్పిస్తున్న సీడీపీవో కుమారి, వైద్యుడు రసూల్

విద్యార్థినులకు ఆత్మరక్షణ విద్య అవసరం

బేస్తవారపేట, న్యూస్‌టుడే: విద్యార్థినులు చిన్నతనం నుంచే విద్యతో పాటు ఆత్మరక్షణ కోర్సుల్లో ప్రావీణ్యం పొందేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సీడీపీవో కుమారి, ప్రాథమిక ఆసుపత్రి వైద్యుడు రసూల్ సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని పూసపాడు ప్రభుత్వ వైద్యశాలలో టీనేజ్ ప్రెగ్నెన్సీ, న్యూట్రిషన్, బాల్యవివాహాలు, ప్రధానమంత్రి మాతృవందన యోజన వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీటి సరఫరా ప్రభుత్వ లక్ష్యం

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: ఇంటింటికీ కుళాయల ద్వారా తాగు నీరం దించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని నియోజకవర్గ తెదేపా బాధ్యుడు గూడూరి ఎరిక్సన్‌బాబు అన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా రూ. 1290 కోట్లతో ఐదు నియోజకవర్గాల ప్రజలకు వెలిగొండ జలాలు అందించేందుకు చేపట్టిన అమరజీవి జలధార కార్యక్రమంలో భాగంగా చింతల అగ్రహారంలో రూ.14 లక్షలతో చేపట్టిన ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి ఆయన శుక్రవారం భూమి పూజ చేశారు. ఎన్నో కాలనీలో నీటి బోరును ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు తొలి దశ పనులు జులై నాటికి పూర్తి చేసి కృష్ణా జలాలు అందించనుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసన్నాదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ క్రమరాంబీక, మండల తెదేపా అధ్యక్షుడు షేక్ మాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్సై సందీప్

గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన

కనిగిరి, న్యూస్‌టుడే: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కనిగిరి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం వివిధ ఉన్నత పాఠశాలల విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. బాలికలకు దీని గురించి చెప్పడం అందరి బాధ్యత అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు అర్థమయ్యే రీతిలో దీని గురించి చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై కె.శ్రీనివాసరెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

● మార్కాపురం: బాల, బాలికలకు నేటి రోజుల్లో తప్పనిసరిగా స్వీయ రక్షణ ప్రాముఖ్యాలను అలవర్చుకోవాలని, ఎదుటివారి నుంచి తమను తాము రక్షించుకునే విధానాలను నేర్చుకోవాలని మార్కాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. సుబ్బారావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మార్కాపురం పోలీసు స్టేషన్‌లో విద్యార్థులకు పోలీసు చట్టాలు, పోలీసుల నుంచి పొందే సేవలు, సైబర్ నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సై ఎం. సైదుబాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వ్యర్థాలతో పూడ్చేస్తున్నారు!

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరులో ఆర్టీసీ బస్టాండ్ నుంచి కుమ్మరిమంకట్ట సెంటర్ వరకు రహదారికి ఇరువైపులా ఉన్న కాలువలు పూర్తిగా వ్యర్థాలతో నిండిపోయాయి. ఏడాది కిందట పురపాలక అధికారులు కాలువల్లో పూడికను అరకొరగానే తీయించారు. మరోవైపు రహదారికి ఇరువైపుల ఉన్న చిరువ్యాపారులు కాలువల్లోనే వ్యర్థాలను నిత్యం పడేస్తుండటం, మద్యం దుకాణాల వద్ద తాగి పడేస్తున్న ప్లాస్టిక్ సీసాలతో కాలువల్లో పూడిక మళ్లీ మొదటికే వచ్చింది. ఇప్పటి నుంచే పారిశుధ్య సిబ్బంది వ్యర్థాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి. లేదంటే ఏ చిన్న వర్షం పడినా మురుగు నీరు రహదారిపై వచ్చేస్తుంది.

సేకరిస్తారు.. ఇక్కడే పడేస్తారు

గిద్దలూరులోని నంద్యాల రహదారిలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రహరీ పక్కనే రిక్షాలో సేకరిస్తున్న చెత్తను పడేస్తున్నారు. దాన్ని ట్రాక్టర్లలో దంపింగ్ యార్డుకు తరలించకుండా కొన్ని రోజుల నుంచి పురపాలక పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారు. పరిశరాల అక్కడ దుర్వాసన వస్తుందటంతో పాటు రహదారిపై వాహనాలు వెళ్లే వేగానికి ఆ వ్యర్థాలు గాలిలోకి ఎగిరి చిందరవందరగా పడుతున్నాయి. – గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే

రహదారిపైనే మరమ్మతులు.. ప్రమాదాలకు అవకాశాలు

అమరావతి-అనంతపురం జాతీయ రహదారిపై స్థానిక వై జంక్షన్ సమీపంలో రోడ్డు పైనే కొందరు భారీ వాహనాలకు మరమ్మతులు చేస్తున్నారు. దీంతో ఈ మార్గం మీదుగా నిత్యం వందల సంఖ్యలో రాకపోకలు సాగించే వాహనాలకు ట్రాఫిక్ అంతరాయం కలగడమే కాకుండా, ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఏర్పడుతోంది. దీనిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రయాణికులు కోరుతున్నారు. –కంభం, న్యూస్‌టుడే

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

మార్కాపురం (గ్రామీణం), న్యూస్‌టుడే: నేటి యువత మూఢ నమ్మకాలను వీడి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని జన విజ్ఞాన వేదిక మార్కాపురం జిల్లా ఆరోగ్య కన్వీనర్ డాక్టర్ బీ.శరత్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని గౌతమ డిగ్రీ కళాశాలలో 'మానత అవిష్కరణలు- శాస్త్రీయ విజ్ఞానం' అనే శీర్షిక నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా కార్యదర్శి ఏనుగుల రవికుమార్, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ జి.వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జేవీవీ జిల్లా ఆరోగ్య కన్వీనర్ డాక్టర్ శరత్

ఇరాన్‌పై దాడి గర్హనీయం: సీపీఎం

సీ.ఎస్.పురం, న్యూస్‌టుడే: ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధాన్ని ప్రజలంతా ఖండించాలని సీపీఎం మార్కాపురం జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్ హనీఫ్ కోరారు. సీపీఎం మండల కమిటీ సమావేశాన్ని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ.. ఇరాన్‌లో అణ్యాయుధాలు ఉన్నాయనే నెపంతో చమురు సంపదను కొల్లగొట్టడానికి అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధానికి దిగాయని చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్లో చమురుధరలు నియంత్రించడం ద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తన ఆధీనంలో ఉంచుకోవాలని అమెరికా ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దీన్ని ప్రజాస్వామ్యవాదులు, భారత్ ఖండించాలన్నారు.

ఇంటింటికీ తాగునీటి సరఫరా ప్రభుత్వ లక్ష్యం

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: ఇంటింటికీ కుళాయల ద్వారా తాగు నీరం దించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని నియోజకవర్గ తెదేపా బాధ్యుడు గూడూరి ఎరిక్సన్‌బాబు అన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా రూ. 1290 కోట్లతో ఐదు నియోజకవర్గాల ప్రజలకు వెలిగొండ జలాలు అందించేందుకు చేపట్టిన అమరజీవి జలధార కార్యక్రమంలో భాగంగా చింతల అగ్రహారంలో రూ.14 లక్షలతో చేపట్టిన ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి ఆయన శుక్రవారం భూమి పూజ చేశారు. ఎన్నో కాలనీలో నీటి బోరును ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు తొలి దశ పనులు జులై నాటికి పూర్తి చేసి కృష్ణా జలాలు అందించనుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసన్నాదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ క్రమరాంబీక, మండల తెదేపా అధ్యక్షుడు షేక్ మాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్సై సందీప్

గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన

కనిగిరి, న్యూస్‌టుడే: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కనిగిరి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం వివిధ ఉన్నత పాఠశాలల విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. బాలికలకు దీని గురించి చెప్పడం అందరి బాధ్యత అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు అర్థమయ్యే రీతిలో దీని గురించి చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై కె.శ్రీనివాసరెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

● మార్కాపురం: బాల, బాలికలకు నేటి రోజుల్లో తప్పనిసరిగా స్వీయ రక్షణ ప్రాముఖ్యాలను అలవర్చుకోవాలని, ఎదుటివారి నుంచి తమను తాము రక్షించుకునే విధానాలను నేర్చుకోవాలని మార్కాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. సుబ్బారావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మార్కాపురం పోలీసు స్టేషన్‌లో విద్యార్థులకు పోలీసు చట్టాలు, పోలీసుల నుంచి పొందే సేవలు, సైబర్ నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సై ఎం. సైదుబాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దుకాణాల నీడలే శరణ్యం.. రోడ్డే బస్సులు ఆగే ప్రాంగణం

బేస్తవారపేట, న్యూస్‌టుడే

ఏళ్లు గడుస్తున్నా బేస్తవారపేట పరిస్థితి మారడం లేదు. పేరుకే పెద్ద గ్రామ పంచాయతీ, మండల కేంద్రంగా ఉన్నా.. ప్రజలకు కనీస అవసరమైనా బస్టాండ్ ప్రాంగణం నేటికీ లేకపోవడం ఇక్కడి దుస్థితికి అద్దం పడుతోంది. వర్షం వచ్చినా.. ఎండకాలం వచ్చినా ప్రయాణికుల అవస్థలు మాత్రం వర్ణనాతీతం. విద్యార్థుల నుంచి మొదలు వృద్ధుల దాకా ప్రయాణాలు పూడు బస్సుల కోసం వేచి ఉండటానికి కనీస నీడ కరవైంది. దీంతో వారంతా ఆయా సమీప దుకాణాల వద్ద పడిగాపులు పడాల్సిందే. కొందరైతే రహదారుల వెంబడి ప్రమాదకరంగా ఎండలోనే నిల్చుంటున్నారు. వివిధ పనుల నిమిత్తం మండలంలోని 19 పంచాయతీల్లోని 43 గ్రామాల ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి మండల కేంద్రానికి ఎక్కువ మంది వస్తుంటారు. వీరికి దాహం వేసినా గుక్కెడు నీళ్లు కూడా ఉండవు. దుకాణాల్లో నీళ్ల బాటిళ్లు కొనాల్సిందే. చివరికి మరుగుదొడ్లకు వెళ్లాలి వచ్చినా.. వసతులు లేవు. ఒంగోలు, కనిగిరి, గిద్దలూరు, నంద్యాల, కడప, జమ్మలమడుగు, పుట్టపర్తి, ప్రొద్దుటూరు తదితర డిపోలకు చెందిన బస్సులు బేస్తవారపేట మీదుగా పలు ప్రాంతాలకు వెళ్తుంటాయి. బస్సు డ్రైవర్లు, కండక్టర్లు కూడా మూత్రశాలలు లేక ఇబ్బందులు పడుతున్నారు.

బస్సు కోసం దుకాణాల ముందు కూర్చుని వేచి చూస్తున్న విద్యార్థులు

శంకుస్థాపన చేసినా..

గతంలో బేస్తవారపేటలోని అంకాలమ్మ ఆలయం సమీపంలో జాతీయ రహదారిని ఆనుకుని బస్టాండ్ నిర్మాణం కోసం సర్వే నంబర్ 283/1లో రెవెన్య

© 2026 Ushodaya Enterprises Pvt. Ltd., All Rights Reserved. | Privacy policy | Terms And Conditions | Powered by : Summit |